క్లుప్తంగా

సభను విజయవంతం చేయండి

ఇచ్చోడ: నిర్మల్ జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించనున్న ప్రగతి నివేదక సభను బీఆర్ఎస్ శ్రేణులు విజయవంతం చేయాలని ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని మినీ ఎన్టీఆర్ స్టేడియంలో రూ. 1157 కోట్ల రూపాయల పనులు ప్రారంభించేందుకు మంత్రి కేటీఆర్ వస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

ఇచ్చోడ: విద్యార్థులు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సాగర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. 167 మంది విద్యార్థులు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. ఆయన వెంట హెల్త్ అసిస్టెంట్ రాజ్‌కిరణ్, ఏఎన్ఎం విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

చేతిపంపు నుంచి మురుగునీరు

ఇచ్చోడ: మండలంలోని సిరిచెల్మ ప్రాథమిక పాఠశాల ఆవరణలోని చేతి పంపు నుంచి మురుగునీరు వస్తోంది. దీంతో విద్యార్థులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మిషన్ భగీరథ ద్వారా పాఠశాలకు నల్ల కనెక్షన్ ఇచ్చినా.. నీరు రాకపోవడంతో తిప్పలు తప్పడం లేదు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మిషన్ భగీరథ నీటిని సరఫరాను పునరుద్ధరించి చేతి పంపుకు మరమ్మతులు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

నూతన కార్యవర్గం

ఆదిలాబాద్‌టౌన్: ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి లక్ష్మి జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా అధ్యక్షురాలిగా రంజనబాయి, ప్రధాన కార్యదర్శిగా పూజ, ఉపాధ్యక్ష, సహాయ కార్యదర్శులతో పాటు 17 మందిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకురాలు రేణుక, సంధ్య, జ్యోతి, కవిత, వర్ష, రాజబాయి, గంగమ్మ, అన్నపూర్ణ పాల్గొన్నారు.

ఎన్నికలపై అవగాహన

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల (బాలుర)లో మంగళవారం మోడల్ ఎన్నికలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస స్వామి మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించడంలో భాగంగా ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల విధానం, ఓటింగ్, గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించే విధానాన్ని వివరించారు. కళాశాల అధ్యాపకులు శివ క్రిష్ణ, పుట్ట లక్ష్మణ్, మజిద్, సందీప్ పాల్గొన్నారు.

వయోవృద్ధుల దినోత్సవం

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని కేఆర్‌కే కాలనీలో గల వృద్ధాశ్రమంలో సెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ పీడీ మిల్కా హాజరై ఆశ్రమంలో ఉన్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వృద్ధాశ్రమంలోని శకుంతల, హీరామన్ అనే వృద్ధులను సన్మానించారు. సెడ్స్ డైరెక్టర్ సురేందర్, సత్యనారాయణ, సతీష్, నర్సిములు, అశోక్ పాల్గొన్నారు.

చెరువులో చేప పిల్లలు వదిలిన అధికారులు

ఇంద్రవెల్లి: మండలంలోని ఏమాయికుంట పరిధిలోని గురుదేవ్ చెరువులో మంగళవారం మత్స్యకారశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లలను వదిలారు. మొత్తం 90 వేల చేప పిల్లలను వదిలినట్లు మత్స్యకార శాఖ ఫీల్డ్ మ్యాన్ సురేశ్ తెలిపారు. మత్స్యకారులు చేరువులో చేపలు పట్టి ఉపాధి పొందాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ లఖన్, మత్స్యకారశాఖ సిబ్బంది వినోద్, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

'కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలి'

ఉట్నూర్‌రూరల్: కాంగ్రెస్ ఖానాపూర్ నియోజకవర్గ టికెట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు భరత్ చౌహాన్‌కు ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జాదవ్ సురేశ్ కోరారు. మంగళవారం ప్రెస్‌భవన్‌లో మాట్లాడారు. 30 సంవత్సరాల నుంచి కాంగ్రెస్‌లో ఉంటూ.. పార్టీ జెండా మోస్తూ.. కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. భరత్ చౌహాన్‌కు టికెట్ ఇస్తే ఆయన గెలుపు కోసం కష్టపడి పని చేస్తామన్నారు.

పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి

ఆదిలాబాద్: పొగాకు ఉత్పత్తులకు ప్రతిఒక్కరూ దూరంగా ఉండాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవాండ్లు అన్నారు. మంగళవారం పొగాకు, ధూమపానం, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల వల్ల కలిగే అనార్థాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా పొగాకు నియంత్రణ విభాగం క్లినికల్ సైకాలజిస్ట్ శ్రీకాంత్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



సంప్రదాయ నృత్యం చేస్తున్న భక్తులు

వైభవంగా రుషి పంచమి ఉత్సవాలు

ఇంద్రవెల్లి మండలంలోని ఏమాయికుంట గ్రామం కాలుబాబా ఆలయంలో రుషి పంచమి ఉత్సవాలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ మహరాజ్ సురేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాలకు తెలంగాణ, మహారాష్ట్ర నుంచి మథర సమాజ్ భక్తులు భారీగా తరలివచ్చారు. కాలుబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, బాబా దర్శనం చేసుకున్నారు. అనంతరం మథుర సమాజ్ భక్తులు బృందం చేసిన సంప్రదాయ నృత్యం ఆకట్టుకుంది. డోలు వాయిద్యాలు అలరించాయి. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

– ఇంద్రవెల్లి



డోలు వాయిస్తున్న మథుర సమాజ్ భక్తులు

బీఎస్పీ జెండా ఎగురవేయాలి



బీఎస్పీ జెండా ఎగురవేస్తున్న నాయకులు

తలమడుగు: గ్రామ గ్రామాన బీఎస్పీ జెండా ఎగురవేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గడుగు మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీఎస్పీ జెండా పండుగ నిర్వహించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అగ్రకుల పార్టీలు చేసిన మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు వివరించాలన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో భాగస్వాములు అయినప్పుడే వారి బ్రతుకులు బాగుపడుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంత్, బోథ్ ఇన్‌చార్జి మెస్రం జంగు బాపు, సంయుక్త కార్యదర్శి పోశెట్టి, తలమడుగు అధ్యక్షుడు పెగ్గెర్ల అరవింద్, ప్రసాద్, రాములు, వినోద్, గంగన్న, ప్రేంకుమార్, రవి పాల్గొన్నారు.

పీహెచ్‌సీ అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న ఎంపీపీ, లక్ష్మి జెడ్పీటీసీ గణేశ్‌రెడ్డి

తలమడుగు: మండలంలోని పీహెచ్‌సీ అభివృద్ధికి కృషి చేస్తామని ఎంపీపీ కల్యాణ లక్ష్మి, జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి అన్నారు. మంగళవారం పీహెచ్‌సీలో అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. భవనం శిథిలావస్థలో ఉందని, భవన మరమ్మతుల కోసం జెడ్పీ నిధుల నుంచి రూ. 3 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. మండలంలో గిరిజనులు ఎక్కువ ఉన్నందున అన్నిరకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మందుల కొరత లేకుండా జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోయి, సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమాకాంత్, వైద్యాధికారి హరీశ్, డాక్టర్ శ్రీకాంత్, వెంకన్న యాదవ్, కరుణాకర్, గంగారం పాల్గొన్నారు.

5న వివేకానంద విగ్రహావిష్కరణ



పనులు పరిశీలిస్తున్న జోగు ప్రేమేందర్

కైలాస్‌నగర్: స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ వేడుకలను ఈనెల 5న అట్టహాసంగా నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ తెలిపారు. పట్టణ సుందరీకరణలో భాగంగా చేపట్టిన వివేకానంద చౌక్ కూడలి ఆధునికీకరణ పనులను మంగళవారం పరిశీలించారు. పనుల ప్రగతి పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేడుకలకు యువత, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. వినాయక్ చౌక్ నుంచి తెలంగాణా తల్లి చౌక్ వరకు కొత్తగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టంను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు బాల శంకర్ కృష్ణ, విగ్రహ శిల్పి ఊరే గణేష్, రంగినేని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండకు చేరుకున్న పాదయాత్ర



పాదయాత్ర చేస్తున్న ఆదివాసీలు

నేరడిగొండ: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కుమురంభీం కాలనీ నుంచి ప్రగతి భవన్ హైదరాబాద్ వరకు చేపట్టిన ఆదివాసీల పాదయాత్ర మంగళవారం నేరడిగొండ మండల కేంద్రానికి చేరుకుంది. రోల్‌మామడ గ్రామస్తులతో మాట్లాడారు. మావల మండలం బట్టిసావర్‌గాం శివారు సర్వే నెంబర్ 72, కుమురంభీం కాలనీలో నివాసం ఉంటున్న ఆదివాసీలకు జీవో నం.58 ప్రకారం ఇంటి పట్టాలు, గృహలక్ష్మి పథకం ద్వారా ఇళ్లు మంజూరు, తాగు నీరు, విద్యుత్, విద్య, వైద్యం, రోడ్డు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఆదివాసీ హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేస్తామన్నారు.

రోడ్డెక్కిన ఆశ కార్యకర్తలు

జైనథ్: డిమాండ్ల నెరవేర్చాలని ఆశ కార్యకర్తలు మంగళశారం రాస్తారోకో నిర్వహించారు. జాతీయ రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాధాలు చేశారు. ఆశ కార్యకర్తల సంఘం మండల అధ్యక్షుడు సవిత మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏళ్లుగా తమతో వెట్టి చాకిరీ చేయించుకుంటుందని ధ్వజమెత్తారు. కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించాలన్నారు.

మోదీ సభకు తరలిన బీజేపీ నాయకులు

ఇంద్రవెల్లి: నిజామాబాద్‌లో బీజేపీ నిర్వహించిన ఇందూరు జనగర్జన మోదీ సభకు ఇంద్రవెల్లి మండలంలోని బీజేపీ నాయకులు భారీగా తరలివెళ్లారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఆరెల్లి రాజలింగు ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక బస్సుల్లో వెళ్లారు. జెడ్పీటీసీ పుష్పలత మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను బొంద పెట్టేది బీజేపీ అని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పద్వాల్ విజయ్‌సింగ్, మరప రాజు, తదితరులు పాల్గొన్నారు.

'ఓర్వలేకనే విమర్శలు'

ఎదులాపురం: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్, బీజేపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు స్వరూప రాణి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం మాట్లాడారు. గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని బీఆర్ఎస్ చేసి చూపెట్టిందన్నారు. మహిళా కార్యదర్శి బొడగం మమత, ఫర్విన్, రమ పాల్గొన్నారు.

జీవో జారీ చేయాలి

ఎదులాపురం: తమ కులవృత్తిని తామే చేసుకునే విధంగా హక్కులు కల్పిస్తూ జీవో జారీ చేయాలని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ద్యాగం వేణు గోపాల్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం మాట్లాడారు. బీసీబంధు, అర్హులైన వారికి గృహలక్ష్మి పథకం వర్తింపచేయాలన్నారు. వృత్తి శిక్షణ, నైపుణ్య కేంద్రాల ఏర్పాటు కోసం రెండెకరాల స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాచకొండ నవీన్, కోశాధికారి మురారి దామోదర్ పాల్గొన్నారు.

మారుమూల గ్రామాలను అభివృద్ధి చేస్తాం

బోథ్: మారుమూల గ్రామాలను అభివృద్ధి చేస్తామని బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని టివిటిపల్లె నుంచి పరుపులపల్లె వరకు రోడ్డు నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరైనందుకు గ్రామస్తులకు మంగళవారం ఆయనను సన్మానించారు. ఈసందర్భంగా పలువురు బీఆర్ఎస్‌లో చేరాగా.. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీ ధర్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

పోలీస్ వాహనం అడ్డగింత

తాంసి: భీంపూర్ మండలంలోని అర్లి(టి) గ్రామానికి చెందిన పలువురు పోలీస్ వాహనాన్ని మంగళవారం అడ్డుకున్నారు. గ్రామానికి చెందిన సట్‌పెల్లివార్ అనిల్ అనే వ్యక్తిని కుటుంబ సభ్యులకు సమాచారం లేకుండా భీంపూర్ పోలీసులు తీసుకెళ్లి రిమాండ్ తరలించారు. అనిల్ భార్య, కుటుంబసభ్యులు గ్రామానికి వచ్చిన పోలీస్ వాహనాన్ని అడ్డుకొని నిరసన తెలిపారు. పాత కేసులో ఇప్పుడు అరెస్ట్ చేసి రిమాండ్‌కు ఎలా తరలిస్తారని, విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై భీంపూర్ ఎస్సై లాల్‌సింగ్ నాయక్‌ను వివరణ కోరగా.. పాత కేసులో వ్యక్తి తప్పించుకొని తిరుగుతుండడంతో రిమాండ్ తరలించామన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

తాంసి: హైదరాబాద్‌లో ఈనెల 6 నుంచి 8 వరకు నిర్వహించే ఫొటోగ్రాఫీ ఎక్స్‌పో సదస్సును మండల ఫొటోగ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలని మండల అధ్యక్షుడు నరోత్తం రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో సదస్సు పోస్టర్‌ను ఎస్సై శివరాంతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సంతోష్, కోశాధికారి కిరణ్, సభ్యులు తారుడి శ్రీనివాస్, జుబేర్, రాజీవ్ రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టు

ఆదిలాబాద్‌రూరల్: తమ సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్‌లోని తమ కార్యాలయం ఎదుట మంగళవారం తలపెట్టిన ఆందోళన కార్యక్రమానికి తరలి వెళ్తున్న అంగన్‌వాడీలను దస్నాపూర్‌లోని తిరుమల పెట్రోల్ పంపు సమీపంలో ముందస్తు అరెస్టు చేసినట్లు మావల ఎస్సై విష్ణు వర్ధన్ తెలిపారు.

సంక్షిప్త వార్తలు

భూమిపూజను విజయవంతం చేయండి

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ పట్టణంలోని అశోక బుద్ధ విహార్‌లో రూ. కోటి వ్యయంతో నిర్మించనున్న ఫంక్షన్ హాల్ భూమిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ట్రస్ట్ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించా రు. అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భీంరావ్ వాఘ్మరే, దాదా సాహెబ్ జాబడే, ఉద్ధవ్ సూర్య వంశీ, అంబాజీ పవర్, ఆకాష్‌దీప్ కాంబ్లే, మదస్తు మహేందర్ పాల్గొన్నారు.

నేడు అన్నదానం

ఇచ్చోడ: మండల కేంద్రంలోని ఆయ్యప్ప ఆలయంలో ప్రతీ బుధవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అన్నదానం కోసం విరాళాలు అందచేసే దాతలు ఆలయ కమిటీని సంప్రదించాలని కోరారు.

20 శాతం ఐఆర్ ప్రకటించాలి

జైనథ్: తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 5 శాతం ఐఆర్ సరైంది కాదని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 20 శాతం ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శివన్న ఒక ప్రకటనలో కోరారు. పెండింగ్‌లో ఉన్న డీఏలు, మెడికల్ బిల్లులు, జీపీఎఫ్ నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు.

న్యాయవాదుల సంతాపం

బోథ్: ఆదిలాబాద్ సీనియర్ న్యాయవాది బెజ్జంకి హనుమంతరావు ఇటీవల మరణించడంతో బోథ్ బార్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వామన్ రావ్, ప్రధాన కార్యదర్శి పంద్రం శంకర్, న్యాయవాదులు సుభాష్, రూపేందర్ సింగ్, ఆడెపు హరీష్, ధమ్మపాల్, కుమ్మరి విజయ్, జమీర్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యనందించాలి

బజార్‌హత్నూర్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని స్టేట్ రిసోర్స్ పర్సన్ సతీష్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ప్రధానోపాధ్యాయురాలు కౌసల్య, ఉపాధ్యాయులు రమణ, జీవన్, విజయలలిత, భూలక్ష్మి, అనిత, అనుసూయ పాల్గొన్నారు.

మహిత సేవలు అభినందనీయం

తాంసి: విద్యార్థుల చదువుకు తోడ్పాటు అందిస్తున్న మహిత స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని తహసీల్దార్ లక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బడీడు పిల్లలను గుర్తించి జిల్లా పరిషత్ పాఠశాలలో చేర్పించారు. వారికి సంస్థ తరపున స్కూల్ బ్యాగు, స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, ఏఎస్సై కేశవ్‌స్వామి, వైద్యాధికారి నర్మద, హెచ్ఎం శ్రీకాంత్, మహిత కోఆర్డినేటర్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

నేడు బేడ బుడగ జంగం మహాసభ

ఎదులాపురం: హైదరాబాద్ రవీంద్రభారతిలో బుధవారం నిర్వహించే బేడ బుడగ జంగం రాష్ట్రస్థాయి మహాసభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు పసుపుల రాజు కోరారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం పోస్టర్ ఆవిష్కరించారు. విద్యావంతులు, మేధావులు, ఉద్యోగస్తులు, యువకులు తరలిరావాలన్నారు. ఇందులో మండల అధ్యక్షుడు బాలాజీ, భీముడు, ప్రశాంత్, నర్సింగ్, అవినాష్, పెద్ది నర్సయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఉట్నూర్‌రూరల్: గిరిజన సంక్షేమ శాఖలో నాల్గో తరగతి ఉద్యోగులుగా పనిచేస్తున్న తమ సమస్యలను పరిష్కరించాలని సంఘం ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడు కేబీసీ నారాయణ కోరారు. మంగళవారం నిర్మల్‌లో ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.

పేదల అభ్యున్నతికి కృషి

● ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

బేల: పేదల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. మంగళవారం మండలంలోని అవాల్‌పూర్‌లో రూ.50 లక్షల వ్యయంతో శ్రీకృష్ణాలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ.5లక్షల వ్యయంతో కమ్యూనిటీ షెడ్డు, రూ.10 లక్షల వ్యయంతో ఫూలాజీ బాబా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. టాక్లీ గ్రామంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని గణేష్ గార్డెన్‌లో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, తహసీల్దార్ వేణుగోపాల్, బీఆర్ఎస్ నాయకులు మినక సుధాంరెడ్డి, తాక్రే గంభీర్, జక్కుల మధుకర్, సతీష్‌పవార్, తన్వీర్‌ఖాన్, గోడం సునీల్ పాల్గొన్నారు.

అదనపు పనిదినాలకు బాధ్యత వహించాలి



మాట్లాడుతున్న డీఆర్‌డీవో కిషన్

బేల: ప్రతీ జాబ్‌కార్డుకు అదనపు పని దినాలు కల్పించిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్‌లే బాధ్యత వహించాలని డీఆర్‌డీవో కిషన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. అక్టోబర్ 2021 నుంచి మార్చి 2023 వరకు రూ.4.59 లక్షల వ్యయంతో చేపట్టిన పనులపై ప్రజావేదిక నిర్వహించారు. మొత్తం 915 పనులు చేపట్టారని, రూ.4.06 కోట్లు కూలీలకు, రూ.53.38 లక్షలు సామగ్రికి కేటాయించడం జరిగిందన్నారు. పనుల్లో, కొలతలు తప్పిదాలు ఉంటే టెక్నికల్ అసిస్టెంట్‌ల నుంచి రికవరీ ఉంటుందన్నారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రూ.65.40 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీరోడ్లు, అటవీశాఖ పరిధిలో రూ.9.10 లక్షల నర్సరీల నిర్వహణ తాలుకు రికార్డులు సామాజిక తనిఖీ బృందానికి ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో ఏపీడీ రాథోడ్ రవీందర్, అంబుడ్స్‌మ్యాన్ వీణ, ఎంపీడీవో మహేందర్ కుమార్, ఏపీవో శ్యాముల్, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న సలాఉద్దీన్

ఉట్నూర్‌రూరల్: దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మండల దివ్యాంగుల ఐక్యవేదిక మండల అధ్యక్షుడు ఎండీ సలాఉద్దీన్ అన్నారు. మంగళవారం ప్రెస్‌భవన్‌లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సలాఉద్దిన్, ఉపాధ్యక్షుడిగా జాకబ్, కోశాధికారులుగా సంచాల రమేశ్, సాబీర్, సభ్యులుగా గోకుల్, సుదర్శన్, బాబా, ప్రశాంత్, లక్ష్మణ్, అలీ, ప్రవళిక, సుభాశ్, రామారావులను ఎన్నుకున్నారు. సమావేశంలో సాబీర్, జాకబ్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల చట్టాలను ఉల్లంఘిస్తున్నారు

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా మైనార్టీ కార్యాలయంలోకి దివ్యాంగులు వెళ్లేందుకు కనీసం ర్యాంపు ఏర్పాటు చేయకుండా అధికారులు చట్టాలను ఉల్లంఘిస్తున్నారని హెచ్‌హెచ్‌డబ్ల్యూఎస్ఏ సొసైటీ అధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్ ఆరోపించారు. మంగళవారం కార్యాలయానికి వెళ్లి మాట్లాడారు. దివ్యాంగుల కోసం ర్యాంపు, వీల్‌చైర్ కూడా ఏర్పాటు చేయలేదన్నారు. కలెక్టర్ స్పందించి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మాట్లాడుతున్న అనిల్ జాదవ్

బోథ్: అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని కనుగుట్టలో గ్రామంలో రూ. 8 లక్షలతో నిర్మించిన బీసీ సంఘం ప్రహరీ ప్రారంభోత్సవానికి హాజరై మాట్లాడారు. రానున్న రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. డీసీసీబీ అధ్యక్షుడు అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ తుల శ్రీనివాస్, ఇచ్చోడ ఎంపీపీ నిమ్మల ప్రీతం రెడ్డి, మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, సర్పంచ్ శ్యామల రమేశ్, జెడ్పీటీసీ సంధ్యారాణి, ముత్యం రెడ్డి, సుభాష్, రోహిదాస్ పాల్గొన్నారు.

అనిల్‌జాదవ్‌కు మద్దతుగా తీర్మానం

తలమడుగు: ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం బరంపూర్ పరిధిలోని మదనాపురం ఆదివాసీలు బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌కు మద్దతుగా మంగళవారం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ఆకర్షితులై మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ పటేళ్లు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



పరామర్శిస్తున్న డీఎంహెచ్‌వో, డీఎంవో

నార్నూర్: గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ అన్నారు. మండలంలోని కొత్తపల్లి-హెచ్ కొలాంగూడ గ్రామాన్ని మంగళవారం సందర్శించారు. గ్రామంలో ఇంటికొక్కరు జ్వరంతో బాధపడుతున్నట్లు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు షేక్ దాదే అలీ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇంటింటికీ తిరుగుతూ జ్వర బాధితులను పరిశీలించారు. కొలాంగూడ, నాగల్‌కొండ, తాడిహత్నూర్, మాన్కాపూర్ గ్రామాల్లో బుధవారం వైద్యశిబిరాలు నిర్వహించాలని వైద్యుడు రాంబాబును ఆదేశించారు. డీఎంవో శ్రీధర్, డిఐవో శ్రీకాంత్, హెచ్‌ఈవో నాందేవ్, సూపర్‌వైజర్ చరణ్‌దాస్, నాయకుడు రామేశ్వర్ రాథోడ్ ఉన్నారు.